# మాది 20 ఏళ్ల జర్నీ




## ఐకాన్ స్టార్ అల్లు అర్జున్

సినిమా : నా జర్నీలో దర్శకుడు సుకుమార్‌తో 20 ఏళ్ల ప్రయాణం. ఈ రోజు నేను హీరోగా ఇలా ఉన్నానంటే ఆయనే కారణం.. నన్ను స్టార్‌ను చేసింది సుకమారే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అన్నారు. డిసెంబరు 5న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుండగా ముంబయిలో 'పుష్ప-2 టీం సందడి చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై అర్జున్ మాట్లాడారు. 'ఈ సినిమా విషయంలో నేను థాంక్స్ చెప్పుకోవాల్సింది నిర్మాతలకు. వాళ్లు లేకుంటే, వాళ్ల సపోర్ట్ లేకుండా ఈ సినిమా సాధ్యపడేది కాదు.
నా చిన్ననాటి స్నేహితుడు నా కెరీర్‌లో ఎన్నో సూపర్‌హిట్ సాంగ్స్ ఇచ్చిన దేవి శ్రీ ప్రసాద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. ఫహద్ ఫాజిల్‌తో పనిచేయడం ఎంతో గ్రేట్‌గా ఉంది. శ్రీలీల, రష్మికతో పని చేయడం ఎంతో హ్యాపీ. గత నాలుగు సంవత్సరాలుగా రష్మికతో కలిసి పని చేశాను. ఆమెతో వర్కింగ్ ఎక్స్‌పీర ియన్స ఎంతో ఎనర్జీ వస్తుంది. నా జర్నీలో దర్శకుడు సుకుమార్‌తో 20 ఏళ్ల ప్రయాణం. ఈ రోజు నేను హీరోగా ఇలా ఉన్నానంటే ఆయనే కారణం.. నన్ను స్టార్‌ను చేసింది సుకమారే. ఐదు సంవత్సరాలు మా లైఫ్‌లో బెస్ట్ ప్రొడక్ట్ ఇవ్వడానికి ట్రై చేస్తున్నాం. ఈ రోజు ప్రపంచంలోని ప్రతి ఇండియన్, ప్రతి భాష వాళ్లు, ప్రతి రాష్ట్రంలో వాళ్లు అందరూ కలిసి పుష్ప-2 విడుదలను సెలబ్రేట్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది' అన్నారు.

## ఎన్నో ఎమోషన్స్

### రష్మిక మందన్నా

. 'పుష్ప దిరైజ్‌లో నా పై చిత్రీకరించిన తొలి సన్నివేశం నాకు ఇంకా గుర్తుంది. ఈ సినిమాలో అవకాశం వచ్చి నప్పుడు అల్లు అర్జున్‌తో యాక్ట్ చేయడం అనగానే.. ఎలా రియాక్ట్ అవ్వాలో అర్థం కాలేదు. ఈ ఐదు సంవత్సరాల ప్రయాణం ఎంతో బాండింగ్ ఏర్పడింది. డిసెంబర్ 5న మా చిత్రం వస్తుందని గర్వంగా చెబుతున్నాను. ఇలాంటి గొప్ప టీమ్‌తో ఎన్ని సార్లు అయినా పనిచేయడానికి రెడీగా ఉంటాను'

## 12వేలకు పైగా స్క్రీన్స్ లో..రిలీజ్

సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా 12 వేలకు పైగా స్క్రీన్స్‌ల్లో రిలీజ్ అవుతోంది. హ్యాయెస్ట్ రిలీజ్ ఫర్ ఐమ్యాక్స్ వెర్షన్ ఫర్ ఇండియన్ ఫిల్మ్. ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ అద్భుతమైన సంగీతం ఇచ్చాడు. ఇందులో కూబా ఫొటోగ్రఫీ అందరినీ మెస్మరైజ్ చేస్తుంది.

## సమంత తండ్రి కన్నుమూత

సినిమా : టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత తండ్రి జోసెఫ్ ప్రభు కన్ను మూశారు. కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఈ రోజు చెన్నైలో తుదిశ్వాస విడిచారు. సిటాడెల్ ప్రమోషన్స్ కోసం ముంబైలో ఉన్న సమంత తన తండ్రి మరణ వార్త తెలియగానే హుటాహుటిన చెన్నై బయలుదేరింది. సమంత తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ 'మళ్లీ నిన్ను కలిసే దాకా నాన్నా' అంటూ సమంత హార్ట్ బ్రేకింగ్ ఎమోజీతో ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. దీంతో, సమంతకు పలువురు సినీ ప్రముఖులు, సన్నిహితులు, అభిమానులు సోషల్ మీడియాలో సానుభూతి తెలియజేస్తున్నారు.

# టాక్ ఆఫ్ ది టౌన్




సినిమా : బాలీవుడ్‌లో ప్రముఖ దంపతులుగా శిల్పా శెట్టి, రాజ్ కుంద్రా జంట ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్ గా మారారు. వీరి ఆస్తుల విలువ దాదాపు రూ. 3,000 కోట్లు ఉంటుందని సమాచారం. దీనితో పాటు, ఇటీవల జరిగిన ఈడీ దాడులు వీరి పేరును మరింత హాట్ టాపిక్‌గా మార్చేశాయి. శిల్పా శెట్టి, రాజ్ కుంద్రా దంపతుల దగ్గర రూ. 3,000 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయని తెలుస్తోంది. ముఖ్యంగా ముంబైలో అరేబియా సముద్ర తీరాన ఉన్న రూ. 100 కోట్ల విలువైన బంగ్లా వీరి జీవనశైలికి అద్దం పడుతుంది. పూణేలో మరో విలాసవంతమైన నివాసం కూడా వీరి సొంతం. లగ్జరీ కార్ల జాబితాలో బెంట్లీ ఫ్లయింగ్ స్పర్, లంబోర్ఘిని అవెంటడార్, బీఎండబ్ల్యూ ఎక్స్5 వంటి కార్లు ఉన్నాయి. ప్రైవేట్ జెట్ సౌకర్యం ఈ జంటకు ప్రత్యేక గుర్తింపును తెచ్చింది. ఇది ఒక లగ్జరీ స్టూడియో అపార్ట్‌మెంట్‌ను తలపిస్తుంది. షూటింగ్‌లు, వ్యక్తిగత ప్రయాణాల కోసం ఈ జెట్‌ను తరచూ ఉపయోగిస్తున్నారు. కుంద్రా వివిధ వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా సంపదను పెంచుకున్నారు. ఐపీఎల్ జట్టు రాజస్థాన్ రాయల్స్‌కు సహ యజమానిగా ఉండటంతో పాటు, స్టీల్, రియల్ ఎస్టేట్, ఫారెక్స్ ట్రేడింగ్‌లలో విస్తృతంగా వ్యాపారాలు చేస్తున్నారు. నటిగా, టీవీ షోల ద్వారా శిల్పా శెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. రూ. 150 కోట్ల నికర ఆస్తులను కలిగి ఉన్నారు.

## వడ్డీతో సహా తిరిగి వస్తుంది

సినిమా : నయనతార తన ఇన్‌స్టాలో పోస్ట్ నెట్టింట వైరల్ మారింది. అవుతోంది. 'అబద్ధాలతో ఎదుటివారి జీవితాలను నాశనం చేసేందుకు ప్రయత్నించకండి. అది కూడా అప్పుతో సమానమే. ఏదో ఒకరోజు మీకు సైతం అంతకు మించి వడ్డీతో సహా తిరిగి వస్తుంది. ఈ విషయం తప్పకుండా గుర్తుపెట్టుకోండి అని పేర్కొంది. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' పేరుతో ఆమె ఓ డాక్యూమెంటరీని నెట్‌ఫ్లిక్స్ స్ట్రీమింగ్ చేస్తోంది. ఇందులో ధనుష్ నిర్మించిన 'నానుమ్ రౌడీ' సినిమాలోని ఓ క్లిప్ ఉపయోగించడంతో ఇద్దరి మధ్య గొడవ మొదలైంది. వీడియో క్లిప్‌నకు పరిహారంగా రూ.10 కోట్లు డిమాండ్ చేస్తూ ధనుష్ నయనతారకు లీగల్ నోటీసులు పంపించారు. దీనిపై నయన్ వివరణ ఇవ్వాల్సిందే అని కోర్టు కూడా ఆదేశించింది.

